గురువారం 24 అక్టోబరు 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/




విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell : 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపె ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com





ఆస్తుల వివాదం.. తల్లి, చెల్లిపై పిటిషన్ వేసిన మాజీ సీఎం వైఎస్ జగన్..
2లో


పెళ్లి చేసుకోవాలన్న ప్రియురాలు.. చచ్చిపొమ్మని పురుగుల మందు కొనిచ్చిన ప్రియుడు.. సీన్ కట్ చేస్తే..?
3లో


మరోసారి సంపన్నుల జాబితాలో.. ట్రంప్‌కి దక్కిన చోటు..
3లో


ఉగ్రవాదంపై దేశాలు కలిసి పోరాడాలి.. బ్రిక్స్ సదస్సులో మోదీ పిలుపు
3లో



### దూసుకొస్తొన్న 'దానా'..ఇయ్యాల తీరం దాటనున్న తుఫాన్..

# 120 కి.మీ వేగంతో గాలులు

**ఇయ్యాల్టి న్యూస్, ఐఎండీ, అక్టోబర్ 23:** దానా తుఫాన్ తీరం వైపు దూసుకొస్తోంది. ఈ తుఫాన్ పెను బీభత్సం సృష్టించనుంది. ఈ మేరకు భారత వాతావరణ శాఖ ఇప్పటికే ఆయా రాష్ట్రాలను అలర్ట్ చేసింది. ప్రాముఖ్యంగా పశ్చిమబెంగాల్, ఒడిశాపై తీవ్ర ప్రభావం చూపనుంది. ప్రస్తుతం ఇది పారాదీప్‌కు ఆగ్నేయంగా 460 కి.మీ, ధమ్రాకు 490 కి.మీ, సాగర్ ద్వీపానికి 540 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. నేడు గురువారం తెల్లవారుజామున ఒడిశా, బెంగాల్ తీరం దాటే అవకాశం ఉంది. ఇక అక్టోబర్ 25న తీవ్ర తుఫానుగా మారి తీవ్ర అలజడి సృష్టించనుంది. ఇక తీరం దాటే సమయంలో గాలి వేగం గంటకు 110 కి.మీ నుంచి 120 కి.మీ వేగంతో ఉండనుందని ఐఎండీ తెలిపింది. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో బెంగాల్, ఒడిశా ప్రభుత్వాలు అప్రమత్తం అయ్యాయి. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇంకోవైపు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు మోహరించాయి. రాష్ట్ర స్థాయి అధికారులు కూడా సిద్ధమయ్యారు. ఇదిలా ఉంటే తుఫాన్ కారణంగా రైల్వేశాఖ అప్రమత్తం అయింది. ముందు జాగ్రత్తగా రైలు సర్వీసులను నిలిపివేసింది. ఈనెల 25 వరకు ట్రైన్ సర్వీసులు ఉండబోవని ఈస్ట్ కోస్ట్ రైల్వే తెలిపింది.

## తిరిగి రాగానే అపోజిషన్‌కు బ్రేకింగ్ న్యూస్..

### సియోల్ టూర్ లో మంత్రి పొంగులేటి షాకింగ్ హింట్



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 23:దక్షిణ కొరియాలోని సియోల్ పర్యటనలో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. టూర్ నుంచి తిరిగి రాగానే అపోజిషన్ కు బ్రేకింగ్ న్యూస్ అంటూ షాకింగ్ హింట్ ఇచ్చారు. ధరణి పోర్టల్, కాళేశ్వరం ప్రాజెక్ట్, ఫోన్ ట్యాపింగ్ కేసు సహా మరికొన్ని బాంబులు సిద్ధమని ప్రకటించారు. ప్రధాన నాయకులకు ఇది తప్పకుండా బిగ్ షాక్ అవుతుందని సియోల్ పర్యటన నుంచి తెలంగాణలో పొలిటికల్ హీట్ పెంచారు. ఆధారాలతో సహా అందరినీ బయటకు లాగుతామని షాకింగ్ కామెంట్స్ చేశారు. కమిషన్ రిపోర్ట్ కూడా అతి త్వరలో రాబోతోందని అన్నారు. కాగా, హైదరాబాద్‌లోని మూసీ నదిని ప్రక్షాళన అంశంపై తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి దక్షిణ కొరియా పర్యటనకు వెళ్లారు. ఆ దేశ రాజధానీ నగరమైన సియోల్‌లో ప్రస్తుతం మంత్రులు, అధికారుల బృందం నాలుగు రోజులుగా పర్యటిస్తోంది. అక్కడ ప్రవహిస్తున్న హాన్, చియోంగ్‌చియాన్ నదులను పరిశీలిస్తున్నారు. ఈ నదుల పునరుజ్జీవం కోసం చేపట్టిన ప్రాజెక్టుల వివరాలు, అనుసరించిన విధానాలను తెలుసుకుంటున్నారు. అదే పద్ధతిలో తెలంగాణలో కూడా మూసీ నదిని ప్రక్షాళన చేయాలని భావిస్తున్నారు.



## విధి ఆడిన వింత నాటకం..

### ఓ వైపు తండ్రి మరణం.. మరో వైపు కుమారుడి జననం

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, అక్టోబర్ 23 : ఆ దంపతులకు వివాహమై 14 నెలలు అవుతోంది. భార్య నెలలు నిండిన గర్భిణి. భర్త బుధవారం తెల్లవారుజామున ఒంటి గంట సమయంలో రోడ్డు ప్రమాదంలో మరణించాడు. భార్య తెల్లవారుజామున 4 గంటలకు పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. కొడుకును చూడకుండా తండ్రి అనంతలోకాలకు చేరిన భర్త అంత్యక్రియల్లో పాల్గొనలేని దుస్థితి ఆమెది. రాజోళి మండలం తుమ్మలపల్లికి చెందిన కురువ కొత్తకోట శివ(28) మంగళవారం సాయత్రం ద్విచక్ర వాహనంపై వెళ్లే క్రమంలో అదుపుతప్పి కిందపడి గాయాలపాలయ్యాడు. దీంతో ఏపీలోని కర్నూల్ ప్రభుత్వ దవాఖానలో స్థానికులు చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మధ్యరాత్రి ఒంటిగంట ప్రాంతంలో మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మి గర్భిణీ కావడంతో ఆమె తల్లిగారిల్లు నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం బలపాలపల్లికి వెళ్లింది. ఆమెకు కూడా పురిటినిప్పులు రావడంతో దవాఖానకు తరలించగా.. బుధవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే లోబీపీ ఉండడంతో వైద్యుల సూచన మేరకు ఆమెకు భర్త మృతి చెందిన విషయాన్ని కుటుంబీకులు చెప్పలేదు. తర్వాత చివరి చూపుకోసం చెప్పడంతో ఆమె రోదన కలిచివేసింది. విధి ఆడిన నాటకంలో ఆమె భర్త అంత్యక్రియలకు సైతం వెళ్లలేకపోయింది.



## కొండా సురేఖ వ్యాఖ్యలతో నా పరువు, ప్రతిష్ట దెబ్బతిన్నాయి

### కోర్టులో కేటీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 23 :** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలతో తన పరువు, ప్రతిష్ట దెబ్బతిన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కొండా సురేఖపై దాఖలు చేసిన పరువు నష్టం కేసులో కేటీఆర్ వాంగ్మూలాన్ని 30 నిమిషాల పాటు నమోదు చేసింది నాంపల్లి స్పెషల్ కోర్టు. సుదీర్ఘకాలం పాటు ప్రజా జీవితంలో ఉన్న నాకు కొండా సురేఖ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం కలిగించాయి. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఏమిటి అని, వాటి గురించి వివరాలు చెప్పగలరా అని కేటీఆర్‌ను జడ్జి ప్రశ్నించారు. అయితే ఒక మహిళ పట్ల తనకున్న గౌరవం నేపథ్యంలో కొండా సురేఖ సాటి మహిళ సమంతతో పాటు నాపై చేసిన అతినీచమైన అభ్యంతరకరమైన వ్యాఖ్యలను తిరిగి చెప్పడం ఇష్టం లేదని కేటీఆర్ అన్నారు. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల తాలూకు పూర్తి రాతపూర్వక ఫిర్యాదును మీ ముందుంచానని కేటీఆర్ తెలిపారు. ఆమె వ్యాఖ్యలను నేరుగా నేను తన నోటితో చెప్పలేను అని కోర్టుకు విజ్ఞప్తి చేశారు కేటీఆర్. ఒక బాధ్యత కలిగిన మంత్రి పదవిలో ఉన్న కొండా సురేఖ కుట్రపూరితంగా తనపై అసత్యపూరిత వ్యాఖ్యలు చేశారన్న కేటీఆర్.బాధ్యత గల పదవిలో ఉన్న మహిళా మంత్రి నా పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారు. డ్రగ్ అడిక్ట్ అని, రేవ్ పార్టీలు నిర్వహిస్తానని కొండా సురేఖ వ్యాఖ్యానించారు. సాక్షులు దాసోజు శ్రవణ్, బాల్క సుమన్, సత్యవతి రాథోడ్.. 18 ఏండ్లుగా నాకు తెలుసు. కొండా సురేఖ వ్యాఖ్యలను టీవీలో చూసి వాళ్లు నాకు ఫోన్ చేసి చెప్పారు. సురేఖ వ్యాఖ్యలతో నా పరువు, ప్రతిష్ట దెబ్బతిన్నాయి. నాతో పాటు బీఆర్ఎస్ పార్టీకి నష్టం చేయాలని కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని కేటీఆర్ తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. ఈ కేసులో తదుపరి విచారణను ఈ నెల 30వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.

## చైతన్యపురిలో ఈటల రాజేందర్ ర్యాలీ...
## మొరపెట్టుకున్న మూసీ నిర్వాసితులు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 23: బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లోని చైతన్యపురి డివిజన్ పరిధిలోని మూసీ నిర్వాసితులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మూసీ పరీవాహక ప్రాంతంలోని వారి సమస్యలు తెలుసుకున్నారు. స్థానికులతో కలిసి ర్యాలీ కూడా తీశారుఈ సందర్భంగా పలువురు బాధితులు ఈటలకు తమ బాధను మొరపెట్టుకున్నారు. మీరు చేసిన పోరాటం వల్లే మా ఇళ్లు ఇప్పటికీ ఉన్నాయన్నారు. అయినప్పటికీ తమకు ఇళ్లు పోతాయేమోననే ఆందోళన ఉందని వాపోయారు. మూసీ సుందరీకరణ కంటే తమ ఇళ్లు తమకు ముఖ్యమని ఈటలతో చెప్పారు.ప్రభుత్వ బృందం సియోల్ వెళ్లి తెల్లటి నీళ్లు చూపిస్తోందని, ఇక్కడ కూడా అలా చేస్తే మూసీ పరీవాహక ప్రాంతం నుంచి తాము వెళ్లిపోవడానికి సిద్ధమని వారు ఈటలతో అన్నారు. ప్రభుత్వం పెట్టే టెన్షన్‌కు తమ ఆరోగ్యాలు చెడిపోతున్నాయని వాపోయారు. కోట్లాది రూపాయలు ఇచ్చినా... తమ ప్రాణాలు పోయినా ఇళ్లలో నుంచి కదిలేది లేదన్నారు.

## సైబరాబాద్ పోలీసులు రెండు వేల సెల్ ఫోన్ల రికవరీ

# సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఘనత




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 23 :సైబరాబాద్ పోలీసులు రెండు వేల సెల్ ఫోన్లు రికవరీ చేశారు. ఆరు నెలల కాలంలో రెండు వేల సెల్ ఫోన్లు రికవరీ చేసినట్లు పోలీసులు తెలిపారు. చోరీ లేదా మిస్ అయిన సెల్ ఫోన్ లోని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసినట్లు తెలిపారు. దాదాపు 5కోట్ల రూపాయల విలువ చేసే సెల్ ఫోన్లు రికవరీ చేశారు. తాజాగా 800 సెల్ ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ నర్సింహా మాట్లాడుతూ.. 800 ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు తెలిపారు. 2.4 కోట్ల రూపాయల విలువైన 800 ఫోన్లను రికవరీ చేశామన్నారు. యాభై మంది పోలీసులు నెలన్నర రోజులు కష్టపడి ఈ ఫోన్లు రికవరీ చేశారని తెలిపారు. ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్లు అమ్మినా, కొన్నా కేసులు నమోదు చేస్తామన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**ఫోన్ పోతే ఇలా చేయండి..**

మొదటగా సెల్?ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి సీఈఐఆర్ పోర్టల్‌లో తన వివరాలను నమోదు చేసుకోవాలి. ఒక్కసారి వివరాలు నమోదు చేసిన తర్వాత చోరీ అయిన ఫోన్?ను ఐఎంఈఐ నంబరు ద్వారా బ్లాక్ చేస్తారు. వేరే సిమ్ కార్డు వేసినా సరే ఇట్టే పసిగట్టేస్తుంది. ఆ విషయాలను పోలీసులకు తెలియజేస్తుంది. దీని ద్వారా పోలీసులు వెంటనే ఫోన్?ను రికవరీ చేసుకుంటున్నారు. ఇప్పుడు జాతీయ స్థాయిలో సెల్?ఫోన్ రికవరీ కేసుల్లో కర్ణాటక మొదటి స్థానం సాధించగా, తెలంగాణ రెండో స్థానంలో కొనసాగుతుంది.

### వరంగల్‌లో దారుణం..

## బాలికపై సీఐ అత్యాచారయత్నం



ఇయ్యాల్టి న్యూస్, వరంగల్, అక్టోబర్ 23: ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఓ బాలికపై రవికుమార్ అనే సీఐ ర్యాంక్ అధికారి అత్యాచారయత్నానికి పాల్పడినట్లుగా ఆరోపిస్తూ బుధవారం కాజీపేట పీఎస్‌లో కేసు నమోదైంది. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. హన్మకొండ పట్టణం వడ్డెపల్లి ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో పొరుగున ఉండే బాలికను ఇంట్లోకి పిలిచి అత్యాచారయత్నానికి పాల్పడగా బాలిక తప్పించుకుని వెళ్లి విషయం తల్లిదండ్రులకు తెలిపింది. తల్లిదండ్రులు వెంటనే కాజీపేట పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సీఐ రవికుమార్‌పై ఫిర్యాదు చేయడంతో అధికారులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ప్రస్తుతం సీఐ పరారీలో ఉన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇదిలా ఉండగా వరంగల్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న సీఐ రవికుమార్‌ను కమిషనర్ అంబర్ కిశోర్ ఝా కొద్దిరోజుల క్రితం ఐజీకి అటాచ్ చేసినట్లు సమాచారం. పోలీస్ అధికారి బాలికపై లైగింక దాడికి పాల్పడినట్లుగా ఆరోపణలతో కూడిన కేసు నమోదు కావడంతో సంచలనం సృష్టించింది. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో పోలీసులపై నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. సమాజంలో అత్యాచార ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాల్సిన పోలీసులే దారుణాలకు పాల్పడటం ఏంటని స్థానిక రాజకీయ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఆ ఒక్క విషయంలో మోడీని అనుసరిస్తా..



### కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 23 : కేటీఆర్ నోటీసులకు భయపడేది లేదన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఉడుత ఊపులకు భయపడేది లేదని.. బండి సంజయ్ అన్నారని.. మళ్లీ ఇప్పుడు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. బండి సంజయ్ తనకు లీగల్ నోటీసులు ఇస్తే, తాను మళ్లీ మళ్లీ లీగల్ నోటీసులు పంపిస్తానన్నారు. రాహుల్ గాంధీకి మోడీ లీగల్ నోటీసులు ఇవ్వలేదా అని ప్రశ్నించారు. లీగల్ నోటీసుల విషయంలో మాత్రం మోడీని అనుసరిస్తానని తెలిపారు. ఇదిలా ఉండగా.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తాజాగా స్పందించారు. నన్ను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక.. లీగల్ నోటీస్ ఇవ్వడం చూస్తుంటే జాలేస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీమంత్రి కేటీఆర్ నాకు లీగల్ నోటీసు పంపినట్లు మీడియాలో చూశానని తెలిపారు. లీగల్ నోటీసుతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారెవరూ లేరని అన్నారు. నన్ను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక లీగల్ నోటీస్ ఇవ్వడం చూస్తుంటే జాలేస్తోందన్నారు. తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదన్నారు. నాపై తొలుత వ్యక్తిగత ఆరోపణలు చేసి అవమానించింది కేటీఆరే.. అన్నారు. అందుకు బదులుగానే నేను మాట్లాడిన అన్నారు. ఆయన సుద్దపూస అనుకుంటున్నాడేమో అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన భాగోతం ప్రజలకు తెలుసని అన్నారు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఏం జరిగిందో, ఆ కేసులను ఏ విధంగా నీరుగార్చారో తెలుసని అన్నారు. ఇప్పటి వరకు మాటకు మాటతోనే బదులిచ్చిన అన్నారు. లీగల్ నోటీసులకు నోటీసులతోనే బదులిస్తా. మేం చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించే వ్యక్తులం అన్నారు. చట్టం, న్యాయం ప్రకారం కూడా ముందుకు వెళతామని తెలిపారు.

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

గురువారం 24 అక్టోబరు 2024



## ఆస్తుల వివాదం.. తల్లి, చెల్లిపై పిటిషన్ వేసిన మాజీ సీఎం వైఎస్ జగన్



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, అక్టోబర్ 23: తల్లి విజయమ్మ, చెల్లి వైఎస్ షర్మిలపై నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ వైఎస్ జగన్ ఫిర్యాదు చేశారు. సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేటు లిమిటెడ్ షేర్ల వివాదంపై క్లాసిక్ రియాల్టీ ప్రైవేటు లిమిటెడ్, వైఎస్ జగన్, వైఎస్ భారతి రెడ్డి పేర్లతో ఐదు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ విషయం ఇప్పుడు సంచలనంగా మారింది.

ఈ పిటిషన్‌లో వైఎస్ షర్మిల, వైఎస్ విజయమ్మతో పాటు సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేటు లిమిటెడ్, చాగరి జనార్దన్ రెడ్డి, కేతిరెడ్డి యశ్వంత్ రెడ్డి, రీజినల్ డైరెక్టర్ సౌత్ ఈస్ట్ రీజియన్, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ తెలంగాణలను ప్రతివాదులుగా చేరుస్తూ పిటిషన్ వేశారు. తాము కంపెనీ అభివృద్ధి కోసం కృషి చేశామని తెలిపారు. 2019 ఆగస్టు 21న ఎంవోయూ ప్రకారం విజయమ్మ, షర్మిలకు షేర్లు కేటాయించామని పేర్కొన్నారు. కానీ వివిధ కారణాలతో కేటాయింపు జరగలేదని చెప్పారు. ప్రస్తుతం ఆ షేర్లను విత్ డ్రా చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నామని పిటిషన్‌లో ప్రస్తావించారు. ఈ ఏడాది సెప్టెంబర్ 3వ తేదీన ఒక పిటిషన్ వేయగా.. సెప్టెంబర్ 11వ తేదీన మూడు పిటిషన్లు, అక్టోబర్ 18న మరో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై తాజాగా విచారణ చేపట్టిన ఎన్‌సీఎల్‌టీ.. ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నవంబర్ 8వ తేదీకి వాయిదా వేసింది.

### పెళ్లి చేసుకోవాలన్న ప్రియురాలు..

## చచ్చిపొమ్మని పురుగుల మందు కొనిచ్చిన ప్రియుడు



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, అక్టోబర్ 23: ప్రేమించానని మాయ మాటలు చెప్పి ప్రేమలోకి దించాడు. నువ్వు లేకపోతే నేను లేను, నువ్వే నా శ్వాస, నువ్వే నా జీవితం అంటూ కల్లిబొల్లి కబుర్లు చెప్పి దాదాపు ఏడేళ్లు ఆ అమ్మాయితో కలిసి తిరిగాడు. చివరకు పెళ్లి చేసుకుందామని అమ్మాయి అడగగానే ఏదో ఒకటి సాకు చెప్పుకుంటూ, లైఫ్ ఎంజాయ్ చేద్దామంటూ దాట వేసుకుంటూ వచ్చాడు. చివరకు ప్రేమించిన అమ్మాయిని వదిలేసి మరో అమ్మాయితో పెళ్లికి సిద్ధమయ్యాడు. ఇదేంటి అని ప్రేమించిన అమ్మాయి గట్టిగా నిలదీస్తే.. అసలు రూపాన్ని బయటపెట్టాడు ఆ ప్రియుడు. అక్కడితో ఆగకుండా చావమని పురుగుల మందు కొనిచ్చాడు. అందుకోసం ఆన్‌లైన్‌లో డబ్బు కూడా చెల్లించాడు. చివరకు ఆ అమ్మాయి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు సిద్ధపడింది. అసలేం జరిగిందంటే.. కాకినాడలో ఏడేళ్లు ప్రేమించిన యువతిని ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించాడు ఉమామహేశ్వరరావు అనే యువకుడు.. యామిని అనే యువతిని ప్రేమించాడు యువకుడు. పెళ్లి వరకు వెళ్లి ఆగిపోయింది.. తర్వాత ఉమామహేశ్వరరావుకు మరొక అమ్మాయితో నిశ్చితార్థం అయింది.. మన సంగతి ఏంటని యామిని ప్రశ్నించింది.. నువ్వు లేకపోతే చనిపోతానని ఉమామహేశ్వరరావు చెప్పింది.. ఫెర్టిలైజర్స్ దుకాణానికి వెళ్లి పురుగుల మందు కొనుక్కుంటానని స్కానర్ పంపించింది.. దానికి ఏమీ అడ్డు చెప్పని ఉమామహేశ్వరరావు పురుగులు మందుకి 275 ఫోన్ పే చేశాడు.. దాంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది యామిని.. ప్రియుడు దక్కకపోవడం, పురుగుల మందు తాగమనడంతో యామిని ఆత్మహత్య చేసుకుంది. వాట్సాప్‌లో మెసేజ్‌లు చూసి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు ఉమామహేశ్వరరావు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా.. న్యాయమూర్తి అతనికి రిమాండ్ విధించారని పోలీసులు వెల్లడించారు.

## ఏపీ మహిళలకు పండగలాంటి వార్త.. దీపావళి రోజు నుంచే





ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, అక్టోబర్ 23:దీపావళి నుంచి ఏపీలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. బుధవారం జరిగిన ఏపీ కేబినేట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దీపం పథకం అమలు సహా, శారదాపీఠానికి గత ప్రభుత్వ భూకేటాయింపులు రద్దు, ఇసుకపై సీనరేజ్, జీఎస్టీ రద్దుపై ఏపీ కేబినేట్ ఆమోదముద్ర వేసింది. సూపర్ సిక్స్‌లో భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను దీపం పథకం ద్వారా ఇవ్వనుంది రాష్ట్ర ప్రభుత్వం. అక్టోబర్ 31 నుంచి ఈ స్కీంను అమలులోకి రానుంది. ఈ పథకం కింద ప్రతీ ఏటా దాదాపుగా రూ. 2,684 కోట్ల భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడుతుందని అంచనా వేస్తున్నారు. దీపం పథకానికి ఈ నెల 27 లేదా 28 నుంచే బుకింగ్స్ ప్రారంభమవుతాయన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకానికి రేషన్‌కార్డ్ ప్రామాణికం కాగా.. ఎల్‌పీజీ కనెక్షన్ ఉన్న అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ స్కీమ్ వర్తిస్తుందన్నారు. ప్రతి 4నెలలకు ఒకసారి సిలిండర్ పొందే అవకాశం ఉందన్నారు. వచ్చే ఏడాది మూడు సిలిండర్లను ఇచ్చేందుకు ఒక షెడ్యూల్‌ను ఖరారు చేశామన్నారు. ఏప్రిల్-జూలై మధ్య మొదటి సిలిండర్, ఆగష్టు-నవంబర్ మధ్య రెండో సిలిండర్, డిసెంబర్-మార్చి 31 మధ్య మూడో సిలిండర్‌ను ఇవ్వనున్నట్లు తెలిపారు. లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో సబ్సిడీ అమౌంట్‌ను 48 గంటల్లో జమ చేస్తామంది రాష్ట్ర ప్రభుత్వం.

### ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో

## శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ సత్తా



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 23: మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గత నెల 15వ తేదీ నుండి మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించార. సెప్టెంబర్ 30 వ తేదీ వరకు దాదాపు 15 రోజుల పాటు జరిగిన మొదటి టార్గెట్ లో తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానం తో పాటు జాతీయస్థాయిలో మూడవ స్థానం లో ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంబుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ నిలిచారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలాంబ దేశవ్యాప్తంగా , రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదులలో మొదటి రెండవ మూడవ స్థానాలలో నిలిచిన వారందరినీ ఢిల్లీ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు, నేషనల్ రెజ్లర్ వినీష్ బోగాట్, కృష్ణవేణి, నిర్మలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడండి.. రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచన



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 23: తెలంగాణ రాష్ట్రానికి తక్షణమే హెూం మంత్రిని నియమించి, శాంతి భద్రతలను కాపాడాలని సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. అంబర్‌పేట్ నియోజకవర్గ బాగ్ అంబర్ పేట డివిజన్ సాయిబాబా నగర్‌లో ఇటీవలే వృద్ధ దంపతులు లింగారెడ్డి, ఊర్మిళ దేవి దారుణ హత్యకు గురికాగా, వారి కుటుంబ సభ్యులను స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో కలిసి కేటీఆర్ పరామర్శించారు. సీనియర్ సిటిజెన్స్ లింగారెడ్డి, ఊర్మిళదేవిని పట్టపగలు మర్డర్ చేయడం దారుణమని అన్నారు. హైదరాబాద్‌లోని ప్రతి ఒక్కరిని ఈ హత్యలు కలిచివేసాయన్నారు. ఆ వృద్ధ దంపతుల ముగ్గురు కుమార్తెలు బాధలో ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 10 లక్షలు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు బాగుండే రాష్ట్రంలో ఇప్పటి వరకు ఈ కేసుని పోలీసులు చేధించలేకపోయారు అని కేటీఆర్ తెలిపారు.



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 23:

26: అంబర్ పేట డివిజన్ రహత్ నగర్ కు చెందిన నజియా ఇటీవల అనారోగ్యం భారిన పడి ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స చేయించుకుంది. ఆమెకు మాజీ మంత్రి హరీశ్ రావు రెకమండ్ లెటర్ తో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన రూ.60 వేల విలువగల చెక్కును బుధవారం గోల్నాక కార్పొరేటర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పులిజగన్ తో కలిసి బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్ బాధితురాలికి అందజేశారు.

## జీవో నెం.29 రద్దు చేయాలి..పి.డి.ఎస్.యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు




ఇయ్యాల్టి న్యూస్, హనుమకొండ, అక్టోబర్ 23: రాష్ట్రంలోని గ్రూప్-1 నియామకాల భర్తీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ వర్గాల అభ్యర్థుల ఉద్యోగ అవకాశాలను దెబ్బతీసే జీవో నెంబర్. 29 తక్షణమే రద్దు చేయాలని, గత నియామకాలకు అనుసరించిన పాత జీవో 55 పునరుద్ధరించి దీని ప్రకారమే ఉద్యోగాలు భర్తీ చేయాలని పి.డి.ఎస్.యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు డిమాండ్ చేశారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ ముందు జీవో నెంబర్. 29 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్లే కార్డ్స్ తో నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ పి.డి.ఎస్.యూ నాయకులు అశోక్ , నరేష్, చరణ్, వీరన్న, సూర్య, స్వాతి, పృథ్వీరాజ్ ,సంగీత, అనూష తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి: ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 23: వ్యక్తి గత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పారిశుధ్య కార్మికులకు సూచించారు.బుధవారం అంబర్ పేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తగా మంజూరైన చెత్తను తరలించే రిక్షాలను జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లతో పాటు డీఎంసీ మారుతీ దివాకర్, ఏఎంహెచ్ వో హేమలత తదితరులు పాల్గొన్నారు.



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 23: అంబర్ పేట నియోజకవర్గం గోల్నాక డివిజన్ లో బుధవారం జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు మంజూరైన చెత్త తరలించే రిక్షాలను అందజేస్తున్న లోకల్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్**

## నాగార్జున పరువునష్టం దావా... కోర్టులో కొండా సురేఖ రిప్లై దాఖలు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , అక్టోబర్ 23: సినీ నటుడు నాగార్జున వేసిన పరువు నష్టం దావాకు సంబంధించి మంత్రి కొండా సురేఖ నాంపల్లి ప్రత్యేక కోర్టులో రిప్లై ఫైల్ దాఖలు చేశారు. నాగచైతన్య, సమంత విడాకుల విషయంలో నాగార్జునపై కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో నాగార్జున పరువు నష్టం దావా వేశారు. నాగార్జున సహా సాక్షుల వాంగ్మూలాన్ని కోర్టు ఇదివరకే నమోదు చేసింది. ఈ క్రమంలో తాజాగా, మంత్రి రిప్లైని ఫైల్ చేశారు. మంత్రి తరఫున ప్రముఖ న్యాయవాది గుర్మీత్ సింగ్ కోర్టులో సమాధానాన్ని ఫైల్ చేశారు. అనంతరం కోర్టు తదుపరి విచారణను ఈ నెల 30వ తేదీకి వాయిదా వేసింది. నాగార్జునపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపాయి. ఆమె వ్యాఖ్యలను టాలీవుడ్ ప్రముఖులు తీవ్రంగా ఖండించారు.

# మరోసారి సంపన్నుల జాబితాలో.. ట్రంప్‌కి దక్కిన చోటు..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 23:మరో రెండు వారాల్లో అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ నుంచి డొనాల్డ్ ట్రంప్, డెమోక్రటిక్ పార్టీ నుంచి కమలా హారిస్‌లు పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అత్యంత సంపన్నుల జాబితాలో ట్రంప్ మరోసారి స్థానం దక్కించుకున్నారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ సూచీ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రపంచంలోని 500 మంది సంపన్నుల జాబితాలో ట్రంప్ 481వ స్థానంలో కొనసాగుతున్నారు. సెప్టెంబరు చివరిలో డొనాల్డ్ ట్రంప్ మీడియా- టెక్నాలజీ గ్రూప్‌లోని ట్రూత్ సోషల్ మీడియా షేర్లు మూడు రెట్లు పెరిగింది. దీంతో ఆయన సంపద 6.5 బిలియన్ డాలర్లకు పెరిగిపోయింది. ఇక, నవంబరు 5వ తేదీన యూఎస్ అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. అయితే, ఈ ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కమలా హారిస్‌కు గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు పలు సర్వేలు తెలియజేస్తున్నాయి. మరోవైపు డొనాల్డ్ ట్రంప్‌నకు సైతం గెలిచే ఛాన్స్ ఉన్నట్లు పలువురు విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన సంపన్నుల జాబితాలో మరోసారి చోటు దక్కించుకున్నారు.




# చిరుతపులితో గేమ్స్ ఆడాలనుకున్నాడు..కట్‌చేస్తే.. ?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 23:ఈ భూమ్మీద అతి భయంకరమైన క్రూర మృగాలు పులులు, సింహాలు. వీటి ఆహారం ఇతర జంతువులు, మనషులే.. వీటి కంటపడిన జీవిని క్షణాల్లో చంపేస్తాయి. అలాంటి భయంకరమైన మృగాలతో కొందరు అప్పుడప్పుడు ఆటలు ఆడుతుంటారు..చివరకు ప్రాణాల మీదకు తెచ్చుకుంటారు. అలాంటి గేమ్స్ ఆడారు ఇక్కడ కొందరు యువకులు.. అడవిలో చిరుతపులితో గేమ్స్ ఆడాలనుకున్నారు..కట్ చేస్తే అదే వారికి సినిమా చూపించింది. ఆ పులికి కోపం వచ్చి వెంబడించి దాడి చేసింది. దీనికి సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. పూర్తి వివరాల్లోకి వెళితే..మధ్యప్రదేశ్‌లోని షాహదోల్ ప్రాంతంలో జరిగింది ఈ షాకింగ్ ఘటన. ఇక్కడ విహారయాత్రకు వెళ్లిన కొందరు యువకులు చావు అంచులదాకా వెళ్లి, చావు తప్పి బయటపడ్డారు. షాహ్‌దోల్‌లోని ఖితౌలీ శ్రేణి అడవిలో సోన్ నది ఒడ్డున విహారయాత్రకు వెళ్లిన కొందరు వ్యక్తులు దూరంగా వెళ్తున్న



చిరుతపులిని చూశారు.. వెంటనే ఆ చిరుత కదలికలను వీడియో రికార్డ్ చేయడం ప్రారంభించారు. మొబైల్ లో రికార్డింగ్ చేస్తూ.. 'రండి రా' అంటూ చిరుతపులిని ఆటపట్టించడం మొదలుపెట్టారు. వారి అరుపులకు ఆగ్రహించిన చిరుత ఒక్కసారిగా వారి వద్దకు పరుగెత్తి దాడి చేసింది. అదృష్టవశాత్తు పెద్ద సంఖ్యలో జనం అరుపులు, కేకలు వేస్తూ బెదిరించే ప్రయత్నం చేశారు.. దాంతో ఆ చిరుత వెనక్కి వెళ్లిపోయింది. ఒక మహిళ, ఓ పోలీసు అధికారితో సహా అక్కడి వారిలో ముగ్గురిని తీవ్రంగా గాయపరిచింది. ఇద్దరి తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్‌మీడియాలో షేర్ చేయగా, అది చాలా వైరల్‌గా మారింది. ఈ వీడియో చూసిన ప్రజలు చిరుతపులిని వేధించినందుకు వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్టోబర్ 20 ఆదివారం జరిగిన ఈ ఘటనకు సంబంధించిన 30 సెకన్ల వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వారంతా అరుస్తూ చిరుతను తమ వైపుకు పిలుస్తున్న దృశ్యాలు వీడియోలో కనిపిస్తున్నాయి. ఈ సమయంలో కొంత మంది ఈ దృశ్యాన్ని మొబైల్ ఫోన్లలో చిత్రీకరించారు. ఈ ఘటన జరిగిన షాడోల్ ప్రాంతంలో కొన్ని రోజుల క్రితం కూడా పర్యాటకులపై టైగర్ దాడి చేసింది. కొద్ది రోజుల క్రితం ఇదే ప్రాంతంలో పులి దాడి జరిగిందని షాడోల్ ఎస్‌డిఎఫ్ఓ బాద్షా రావత్ తెలిపారు. ఈ క్రమంలోనే ప్రజలు ఇక్కడి అడవుల్లోకి వెళ్లవద్దని అటవీశాఖ సూచించింది. ప్రజలేవరూ ఇక్కడి సమీప ప్రాంతాల్లో ఒంటరిగా కూడా తిరగొద్దని పదే పదే హెచ్చరించారు. ఇలాంటి ఘటనల్లో సహాయం చేసేందుకు కంట్రోల్ రూం కూడా ఏర్పాటు చేశారు.

## శరీరం నుంచి గుండెను తీయాలనుకున్నారు.... సీన్ కట్ చేస్తే...!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 23: కెంటుకీలో 36 ఏళ్ల థామస్ అనే వ్యక్తి డ్రగ్ ఓవర్‌డోస్ తో మరణించినట్లు భావించి ఆర్గాన్ డొనేషన్ కోసం శరీరాన్ని సిద్ధం చేస్తుండగా, గుండెను తీసే సమయంలో అతను అకస్మాత్తుగా లేచాడు. ఈ ఘటన వైద్యరంగంలో సంచలనం సృష్టించింది. ఇది గతంలో జరిగినప్పటికీ.. అప్పుడప్పుడూ డాక్టర్లను షాక్‌కు గురి చేసే సంఘటనలు చాలానే జరుగుతుంటాయి. ఇందుకు సంబంధించిన వీడియోలను సైతం మనం తరచూ ఇంటర్నెట్‌లో చూస్తూనే ఉంటాం. ఆ కోవకు చెందిన ఓ ఘటన యూఎస్‌ఏలో చోటు చేసుకుంది. చనిపోయిన వ్యక్తి శరీరాన్ని కోసి గుండెను తీయాలని చూడగా.. ఒక్కసారిగా అతను లేచాడు. ఈ ఘటన 2021వ సంవత్సరంలో కెంటకీ నగరంలో జరిగినప్పటికీ.. ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.వివరాల్లోకి వెళ్తే.. థామస్ అనే 36 ఏళ్ల వ్యక్తి డ్రగ్ ఓవర్ డోస్ కారణంగా ఆస్పత్రి పాలయ్యాడు. మొదటిగా అతడి శరీరంలో ఎలాంటి కదలికలు లేకపోవడంతో.. బ్రెయిన్ డెడ్ అయినట్టు వైద్యులు గుర్తించారు. ఆర్గాన్ డొనేషన్‌లో భాగంగా.. ఆ వ్యక్తి అవయవాలను చెక్ చేసేందుకు పరీక్ష చేయగా.. అతనిలో కదలిక, కళ్లలోంచి నీరు రావడం కనిపించింది. బ్రెయిన్ డెడ్ అని చెప్పడంతో వైద్యులు తదుపరి ప్రక్రియ స్టార్ట్ చేశారు. అతడి శరీరంలోనుంచి గుండెను తీసేందుకు ప్రయత్నిస్తుండగా.. ఒక్కసారిగా లేచి కూర్చున్నాడు. ఆ తర్వాత సదరు పేషెంట్ తన చేతులను టేబుల్‌కేసి కొట్టుకోవడం.. ఏడవడం లాంటివి చేశాడని తెలుస్తోంది. ఇక ఈ కేసు అటు వైద్య రంగంలో పెద్ద చర్చకు దారి తీసింది.

# మిడిల్ ఈస్ట్ సంక్షోభం వేళ.. మోదీతో ఇరాన్ అధ్యక్షుడి భేటీ..


ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 23:ఇజ్రాయిల్-ఇరాన్ సంక్షోభం, హమాస్, హిజ్బుల్లాతో ఇజ్రాయిల్ యుద్ధాల నేపథ్యంలో మిడిల్ ఈస్ట్ తీవ్ర సంక్షోభంలో ఉంది. ఈ నేపథ్యంలో రష్యాలో జరుగుతున్న బ్రిక్స్ సమ్మిట్‌లో ఇరాన్ ప్రెసిడెంట్ మసౌద్ పెజెష్కియాన్ ప్రధాని నరేంద్రమోడీతో ఈ రోజు భేటీ అయ్యారు. పశ్చిమాసియా సంక్షోభం గురించి ఇరువురు నేతలు చర్చించారు. పశ్చిమాసియాలో ప్రస్తుత పరిస్థితిపై భారతదేశం "తీవ్ర ఆందోళన" వ్యక్తం చేసింది. చర్యలు, దౌత్యమార్గాల ద్వారా సంక్షోభాన్ని పరిష్కరించుకోవాలని సూచించింది.

ఇరాన్ అధ్యక్షుడు భారత జోక్యాన్ని కోరారు. మధ్యప్రాచ్యంలో సంక్షోభం తీవ్రతరం కాకుండా న్యూఢిల్లీ కీలక పాత్ర పోషించగలదని నొక్కి చెప్పారు. మిడిల్ ఈస్ట్‌లోని అన్ని దేశాలతో భారత్‌కి స్నేహసంబంధాలు ఉన్నాయి. ఇటీవల ప్రధాని నరేంద్రమోడీ ఇజ్రాయిల్ పీఎం బెంజమిన్ నెతన్యాహూకి ఫోన్ చేశారు. తాజాగా ఇరాన్ అధ్యక్షుడు మోడీని కలిశారు. ఇరాన్ అధ్యక్షుడిని భారత్‌లో సందర్శించాలని ప్రధాని మోడీ ఆహ్వానించినట్లు మన విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇదే విధంగా



ఇరాన్‌లో భారత్ నిర్మిస్తున్న చాబహార్ పోర్టు గురించి కూడా ఇరువురు నేతలు సంభాషించారు. భారత్-ఇరాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై మాట్లాడారు. ఇంటర్నేషనల్ నార్త్-సౌత్ ట్రాన్స్‌పోర్ట్ కారిడార్ లేదా ఐఎన్ ఎస్ టీసీ వంటి వ్యూహాత్మక ప్రాజెక్టులపై చర్చించారు. ఈ సమావేశం తర్వాత పీఎం మోడీ ఎక్స్‌లో .. "ఇరాన్ అధ్యక్షుడు మిస్టర్ మసూద్ పెజెష్కియాన్‌తో చాలా మంచి సమావేశం జరిగింది. మేము మా దేశాల మధ్య పూర్తి స్థాయి సంబంధాలను సమీక్షించాము. భవిష్యత్ రంగాలలో సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి మార్గాలపై కూడా చర్చించాము.." అని ట్వీట్ చేశారు.

## వయనాడ్‌లో ప్రియాంకగాంధీ నామినేషన్ దాఖలు



ఇయ్యాల్టి న్యూస్, కేరళ, అక్టోబర్ 23:కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వయానాడ్ లోక్ సభ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ప్రియాంకా తన నామినేషన్ పత్రాలపై సంతకం చేశారు. ఇక, నామినేషన్ కు ముందు వయానాడ్ కల్పేటాలో సోదరుడు రాహుల్ గాంధీతో కలిసి మెగా ర్యాలీ నిర్వహించారు. ప్రియాంకా గాంధీ నామినేషన్ కార్యక్రమానికి సోనియా గాంధీ, రాహుల్, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్న ఖర్గే సహా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, వివిధ రాష్ట్రాల కాంగ్రెస్ సీఎంలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అయితే, రాహుగాంధీ రాయ్ బరేలీ, వయానాడ్ లో రెండు చోట్ల లోక్ సభ ఎన్నికల్లో గెలవడంతో ఆయన వయానాడ్ స్థానానికి రిజైన్ చేయడంతో ఇక్కడ బై పోల్స్ జరుగుతున్నాయి. రాహుల్ గాంధీ రాజీనామాతో వయానాడ్ బరిలో ప్రియాంకా గాంధీ పోటీ చేస్తుంది. ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడం ఆమెకు ఇదే ఫస్ట్ టైం. ప్రియాంకకి యూడీఎఫ్ సపోర్ట్ ఇస్తుంది. వయానాడ్ లోక్ సభ స్థానం ఉప ఎన్నికలో భాగంగా నవంబర్ 13న పోలింగ్, 23న తుది ఫలితాలు వెలువడనున్నాయి. ఇక ఎల్డీఎఫ్ బలపరిచిన సీపీఐ అభ్యర్థిగా సత్యన్ మొఖేరీ, బీజేపీ క్యాండిడెట్ గా నవ్య హరిదాస్ ఎన్నికల బరిలో నిలిచారు.

## అత్తారింటికి వెళ్లనంటూ మొండికేసిన నవ వధువు.... ఆమె తమ్ముడు ఏం చేసిండంటే...!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 23: పెళ్లి విషయంలో ప్రపంచంలో రకరకాల ఆచారాలు, సంప్రదాయాలు ఉన్నాయి. ఒక్కో ప్రాంతంలో ఒక్కో సంప్రదాయంలో వివాహం జరిపిస్తుంటారు. ఏది ఏమైనప్పటికీ పెళ్లి అంటేనే ప్రతి ఒక్కరి జీవితంలో ఓ మధుర జ్ఞాపకం. దానిని చిరకాలం అందరిలో గుర్తుండిపోయేలా జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు.. ఇక, వివాహ వేడుకలో జరిగే ప్రతి తంతూ విశిష్టమైనదే. అలాగే, పెళ్లిలో జరిగే సరదాలు కూడా అంతే ఉంటాయి. ఇక పెళ్లి అనంతరం జరిగే వధువు అప్పగింతలు మాత్రం ప్రతి ఒక్కరినీ కదిలించేలా ఉంటుంది. చివరకు ఒక్కోసారి వరుడు సైతం కన్నీళ్లు పెట్టుకున్న సంఘటనలు కూడా లేకపోలేదు. అలాంటి ఇక్కడో వధువు వీడ్కోలు సందర్భంగా జరిగి సంఘటన ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది.వైరల్ అవుతున్న ఆ వీడియోలో పెళ్లి అనంతరం అప్పగింతల కార్యక్రమం జరుగుతోంది. అయితే, అత్తింటికి వెళ్లేందుకు వధువు ఇష్టపడడం లేదు. ససేమీరా వెళ్లనంటూ మొండికేసింది. పెద్దగా కేకలు పెడుతూ



ఏడుపు ప్రారంభించింది. దీంతో ఆమె సోదరుడు తనను అమాంతంగా ఎత్తుకుని బలవంతంగా కారులో కూర్చోబెట్టారు. అప్పుడు కూడా ఆ వధువు పెద్దగా ఏడుస్తూనే ఉంది. ఇది చూసిన కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులందరూ ఆశ్చర్యపోయారు. ఊహించని రీతిలో జరిగిన ఈ ఘటన చూసి అందరూ నవ్వుకున్నారు.

# నదిలోకి దూసుకెళ్లిన స్కూల్ వ్యాన్..

## లోపల 18మంది పిల్లలు- లక్కీగా..!!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 23: ఛత్తీస్?గఢ్?లోని స్కతీ జిల్లాలో 18 మందితో వెళ్తున్న స్కూల్ విద్యార్థుల వ్యాన్? ప్రమాదవశాత్తు నదిలోకి దూసుకెళ్లింది. దీంతో ఒక్కసారిగా స్థానికంగా కలకలం రేగింది. గ్రామస్థులంతా ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పాఠశాలలకు విద్యార్థులను తీసుకెళ్లే వాహనాల విషయంలో ఆందోళన వ్యక్తం చేశారు. అసలేం జరిగిందంటే? ..స్కతీ జిల్లా హస్పాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిసౌద్ గ్రామంలో కొన్నాళ్ల క్రితం సోన్? నదిపై ప్రభుత్వం వంతెనను నిర్మించింది. నదికి అవతలి వైపు ఉన్న ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, వివిధ వాహనాల్లో రోజూ వంతెనపై నుంచే చేరుకుంటారు. ఆ విధంగానే ఓ స్కూల్?కు చెందిన 18 విద్యార్థులు వ్యాన్?లో బుధవారం ఉదయం బయలుదేరారు. వంతెనపై చేరుకోగానే అదుపుతప్పి నదిలోకి దూసుకెళ్లింది వాహనం. అది గమనించిన స్థానికులు వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు. అనేక మంది ప్రజలను అక్కడికి రప్పించారు. అంతా కలిపి వ్యాన్?లోని విద్యార్థులను సురక్షితంగా బయటకు తీశారు. వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారంతా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విద్యార్థులంతా హస్పాద్?లోని హ్యాపీ పబ్లిక్ స్కూల్?కు చెందిన వారని స్థానికులు తెలిపారు. చిన్నారులంతా క్షేమంగా ఉన్నారని వైద్యులు ధ్రువీకరించారు.

# ఉగ్రవాదంపై దేశాలు కలిసి పోరాడాలి.. బ్రిక్స్ సదస్సులో మోదీ పిలుపు

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 23: ఉగ్రవాదంపై అన్ని దేశాలు కలిసి పోరాడాలని బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోడీ పిలుపు నిచ్చారు. రష్యాలోని కజాన్‌లో జరిగిన 16వ బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా పుతిన్‌పై ప్రశంసలు కురిపించారు. బ్రిక్స్ సమావేశాన్ని పుతిన్ విజయవంతంగా నిర్వహించారంటూ కొనియాడారు. భవిష్యత్‌లో బ్రిక్స్ మరింత



పటిష్టమైన వేదిక అవుతుందని ఆకాంక్షించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధిపై బ్రిక్స్ దృష్టి పెట్టాలని సూచించారు. ప్రపంచంలో 40 శాతం జనాభాకు బ్రిక్స్ ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తల్లి పేరుతో మొక్క నాటే కార్యక్రమాన్ని భారత్‌లో చేపట్టినట్లు గుర్తుచేశారు. ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరి ఉండటం సరికాదని.. ఉగ్రవాదంపై అన్ని దేశాలు కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దృఢమైన మద్దతు అవసరమని.. ద్వంద్వ ప్రమాణాలకు చోటు లేదన్నారు. అలాగే గ్లోబల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో సంస్కరణలు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఇక బ్రిక్స్ దేశాలు లోకల్ కరెన్సీ ద్వారా వ్యాపారం చేసుకోవడాన్ని ప్రోత్సహించాలని ప్రధాని మోడీ కోరారు.

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

గురువారం 24 అక్టోబరు 2024




చూసి ముర్వాలే

## రామ్ చరణ్ కొత్త రోల్స్ రాయిస్ కారుకి ఫ్యాన్సీ నెంబర్.. ఏంటో తెలుసా..



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 23: గ్లోబల్ సూపర్ స్టార్ రామ్ చరణ్ త్వరలో గేమ్ ఛేంజర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. దీనికి సంబంధించిన షూటింగ్ కూడా పూర్తయింది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. జనవరి 10న విడుదల కానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజాగా రామ్ చరణ్ రోల్స్ రాయిస్ కారు కొన్నాడు. రోల్స్ రాయిస్ లేటెస్ట్ వెర్షన్ స్పెక్ట్రా కారు కొనుగోలు చేసిన తర్వాత కారు రిజిస్ట్రేషన్ కోసం ఆర్టీసీ కార్యాలయానికి వచ్చారు. అయితే దాదాపు 7.5 కోట్లు ఖర్చు చేసి కొనుగోలు చేసిన ఈ కారుకి TG 09 2727 ఫ్యాన్సీ నెంబర్ వచ్చింది. ఇక ఇప్పటికే చరణ్ దగ్గర ఫ్యాన్సీ నంబర్స్ తో చాలా కార్లే ఉన్నాయ్. అలా ఇప్పుడు చెర్రీ కార్ గ్యారేజ్ లో ఈ కార్ కూడా చేరింది. ఇక ఈ కార్ రిజిస్ట్రేషన్ కోసం చరణ్ వెళ్ళినప్పుడు ఫాన్స్ తో ఆ ప్రదేశం కిక్కిరిసిపోయింది. రెజిస్ట్రేషన్ అనంతరం అక్కడున్న అధికారులందరూ ఆయనతో ఫోటోలు దిగారు. ఇకపోతే ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి దగ్గర కూడా రోల్స్ రాయిస్ కారు ఉంది. అలాగే పలువురు సెలబ్రెటీస్ దగ్గర కూడా ఉంది. ప్రస్తుతం రామ్ చరణ్ కారుకి సంబందించిన ఈ ఫ్యాన్సీ నెంబర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.



## వెరైటీ చీరకట్టులో కాంతార భామ సప్తమి గౌడ ఖతర్నాక్ ఫొటోలు..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 23: కాంతార హీరోయిన్ సప్తమి గౌడ తాజాగా ఇలా వెరైటీ చీరకట్టులో అదిరిపోయే ఫొటోలతో అలరిస్తుంది.

## ప్రభాస్ పుట్టిన రోజు.. కృష్ణంరాజు విగ్రహం వైరల్..

### ప్రభాస్ పెద్దమ్మను కలిసిన హీరోయిన్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 23:ఈ రోజు రెబల్ స్టార్ ప్రభాస్ బర్త్ డే. ఇక ఈ సందర్భంగా డార్లింగ్ పుట్టినరోజు వేడుకలను పెద్ద ఎత్తున సెలబ్రేట్ చేస్తున్నారు ఫాన్స్. నిన్న సాయంత్రం నుండే ప్రభాస్ ఇంటి వద్ద హడావిడి మొదలుపెట్టారు. మరోవైపు టాలీవుడ్ సినీ సెలబ్రిటీస్ సైతం సోషల్ మీడియా వేదికగా విషెస్ తెలుపుతున్నారు. అలాగే తను కమిట్ అయిన సినిమాల నుండి వరుస అప్డేట్స్ కూడా విడుదల చేస్తున్నారు.అయితే తాజాగా పొట్టేల్ మూవీ టీమ్ కూడా డార్లింగ్ కి విషెస్ తెలిపారు. పొట్టేల్ టీమ్ స్వయంగా డార్లింగ్ ఇంటికి వెళ్లి మరీ ఒక వీడియోను రిలీజ్ చేశారు. ఇక ఆ వీడియోలో ప్రభాస్ పెద్దమ్మ శ్యామలా దేవితో అనన్య నాగళ్ళ మాట్లాడుతూ..ఈ నెల 25న పొట్టేల్ రిలీజ్ అవుతుందని తెలిపారు. దానికి శ్యామలా దేవి సపోర్ట్ చేస్తూ కచ్చితంగా ఈ సినిమా పెద్ద హిట్ అవుతుందని, దీంతో పొట్టెల్ కూడా హీరో అయిపోతుందని అన్నారు. ఇక ఈ వీడియోలో గమనించాల్సిన విషయం ఏంటంటే.. ఈ వీడియో బ్యాగ్రౌండ్ లో కృష్ణం రాజు గారి విగ్రహం ఉంది. ఇక అది చూస్తుంటే నిజంగానే అక్కడ మనిషే ఉన్నాడేమో అనేలా ఆ విగ్రహం ఉంది. దీంతో ఈ వీడియో చూసినవారంతా డార్లింగ్ పుట్టిన రోజు నాడు ఇలా అయన విగ్రహం కనిపించడం చాలా సంతోషంగా ఉందని, ప్రభాస్ కి అయన దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయని కామెంట్స్ పెడుతున్నారు.






## అందంలో వెన్నెలకి.. సొగసులో మధనుడి భార్యకి ప్రగ్య పోటీ..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 23: ప్రగ్యా జైస్వాల్ మోడల్ గా, నటిగా బాగా ఫేమస్. ఆమె తెలుగు, తమిళం, హిందీ భాషా చిత్రాలలో ఎక్కువగా నటిస్తుంది. ఆమెకు చిన్నప్పటి నుంచి నటన, నాటకాల పట్ల మక్కువ ఎక్కువ. తెలుగు కంచె, ఓం నమో వెంకటేశాయ, జయ జానకి నాయక, అఖండ, వంటి విజయవంతమైన సినిమాల్లో నటించింది. తెలుగు తన నటనకి అవార్డులు కూడా అందుకుంది. తాజాగా ఆమె షేర్ చేసిన సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.

## బ్లాక్ డ్రెస్‌లో..

### మృణాల్ ఠాకూర్ స్టైలిష్ లుక్స్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 23:హీరోయిన్ మృణాల్ ఠాకూర్ తాజాగా బ్లాక్ డ్రెస్ లో ఫ్రీ హెయిర్ స్టైల్ తో ఇలా స్టైలిష్ లుక్స్ లో ఫొటోలు పోస్ట్ చేసింది.





## స్టార్ హీరో కూతురికి సినిమా కష్టాలు.. అవకాశాల కోసం అందాల ఆరబోత

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 23:హీరో రాజశేఖర్ కూతురుగా శివాత్మిక రాజశేఖర్.. దొరసాని సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. తొలి సినిమా అనుకున్నంతగా ఆకట్టుకోలేకపోయినా.. నటిగా మాత్రం ఈ భామకు మంచి మార్కులు పడ్డాయి. ఆ తర్వాత సోషల్ మీడియాలో రచ్చ చేయడం మొదలుపెట్టింది.


PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.